# మార్పు

"రండమ్మా రండి. కారు రెడీగా ఉంది" సన్మాన సభ ముగిసి బయటకు రాగానే ఆహ్వానించాడు విదేశ మద్య వర్తకుల సమాఖ్య అధ్యక్షుడు.

"మీరేమి మోహమాట పడకండి" సందేహిస్తూ నించున్న నన్ను ఉద్దేశించి అన్నాడు. "ఈ కారు మీదే అనుకొండమ్మా. మీ దయ ఉంటేనే గదా మేము పచ్చగా ఉండేది"

కారు ఎక్కుతుంటే నాకు నవ్వు వచ్చింది. ఆరు నెలల్లో ఎంత మార్పు వచ్చింది! ఆరు నెలల క్రితం నన్ను 'మీరు' అని సంబోధించిన వాళ్ళని నేనెరగను. అప్పట్లో నన్నెరిగిన వాళ్ళే తక్కువ! కానీ ఇప్పుడు ....

ఊరంతా నన్నెరుగుదురు.

సారా వ్యతిరేక ఉద్యమానికి ఊపిరిపోశానని కొనియాడు తున్నారు.

ఎంతపని చేసింది ఈ సారా!

నాకు నవ్వాలనిపించింది.

ఎనిమిది నెలల క్రితం మేనమామని మనువాడి, పట్నానికి కొంత దూరంలో ఉన్న పల్లెకి కాపురానికి వచ్చాను. అందరి ఆడపిల్లల లాగే, గుట్టుగా, సంసారం చేసుకోవలనే కోరుకున్నాను కానీ...

రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బు, భర్త చేతిలో సారాగా మారిపోతూ ఉంటే...

మొదట్లో సానుభూతిగా చూశాను.

తరువాత అనునయంగా, ఆ అలవాటు మానమని అర్థించాను.

ఫలితం రాకపోయింది. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా ఫలితం లేకపోవటం

వల్ల నాకు నా మీదే కోపం వచ్చింది. ఆలోచనా శక్తి కోల్పోయాను. పట్టరాని కోపంతో పిచ్చెక్కిన నేను ఊరి చివరనున్న సారా దుకాణానికి వెళ్ళాను. సారా పేకట్లు చించి పారేశాను.

సారా తాగే భర్తల బాధ భరించలేని ఆడవారు నాకు అండగా నిచిచారు గానీ మా మామ మాత్రం ఊరు కోలేదు.

"నువ్వు ఏమైనా నాయకురాలివై పోదామనుకుంటున్నావా?" జుట్టు పట్టుకొని ఈడ్చి నేలమీదకు తోసి అరిచేడతను "నోరుమూసుకొని పడిఉండు. నీన్ను నరీకి పోగులు పెట్టటం నాకేం కష్టం కాదు. కానీ, మా అప్పుమొహం చూచి ఊరు కుంటున్నాను".

నేను ఊరు కోలేదు. సారా వ్యతిరేక ఉద్యమం సాగించాను. ఇప్పుడు మా ఊరిలో సారా దుకాణాలు లేవు. మాఊరులోనే కాదు, చుట్టు పక్కల గ్రామల్లో కూడా లేవు. సారా దుకాణాల ఎత్తివేతకు నేనే కారణమని పొగుడుతున్నారు సన్మానాలు చేస్తున్నారు.

ఎంత ఘనంగా సాన్మానించారు ఈ రోజు. ఎంత మంది జనం! ఎన్ని శాలువాలు కప్పారు!

నా కళ్ళు చెమర్చాయి. మామ వస్తే బావుండేది. చూసి ఆనందింవేవాడేమో!

కారు మా వీధి చేరుకుంది. తృతీయ చంద్రుడు వెదజల్లిన వెన్నెల బిందువులా మా వీధిలో ఉట్టి పడుతోంది. వీధి ప్రశాంతంగా ఉంది.

ఆరునెలల క్రితం ఈ సమయంలో మా వీధి ఇలా ఉండేది కాదు. త్రాగిన వారి అర్ధ రహితమైన మాటలతో, ఆడవారి కేకలతో కోలాహలంగా ఉండేది. త్రాగిన మైకంలో వున్నవారు విసరేసిన అన్నం గిన్నెలొంచి జారిపడిన మెతుకులు అక్కడక్కడ పడి ఉన్న మా వీధి, అక్కడక్కడ చుక్కలు విరిసిన అమావాస్య నాటి ఆకాశంలా ఉండేది.

# మనిషి పెంచిన ఆవు

రోడ్డువారగా అలవాటయిన చోట కారు ఆపిదిగాను వంద అడుగులదూరములో రోడ్డు మలుపు తిరుగేచోట వుంది ఆ దుకాణము దుకాణము అంటే పెద్ద దుకాణమేమి కాదు మంచి మానవుల మనస్తతత్వములలా ఎదిగిన యూకలిప్టస్ చెట్ల క్రింద గోనెసంచులమీద పరచిన మొక్కజొన్న పొత్తులు అమ్మే దుకాణం.

దుకాణము ఎదురుగా జనము గుమ్మిగూడిఉన్నారు. ఎందుకో మమూలు కన్నా ఎక్కువ రద్దీ ఉన్నట్లు తోచింది నాకు.

అంచలెంచెలుగా ఎదిగి అందరికి చిరునవ్వుల వెన్నెలని పంచి పెట్టే చుక్కలరాజుని విషాధవీ చికలు కబళించినందువల్ల రోడ్డు కొంత చీకటిగావుంది. ఎదరురుగా దుకాణములకు దగ్గరగావున్న మెర్కురీ బల్బుకూడా ప్యూజయినట్టుంది.

జాగ్రత్తగ అడుగువేసాను.

నెలరోజుల క్రితము మాట అది ఆఫీసునుంచి ఇంటికి వస్తున్నాను.

సాయం కాలపు సూర్యుడునే మండే కుంపటినుంచి ఎగిరి పడిన ఎర్రని నిప్పు కణికలు వేయి శకలాలుగా పశ్చిమాకాశాన్న పడివున్నాయి రోడ్డు మలుపుతిరిగే చోట గుమిగూడి ఉన్న జనాన్ని చూసి ఆగాను గోనెసంచీపైన మొక్కజొన్న పొత్తులు పరచి కూర్చున్నాడు ఓ ముసలివాడు పక్కనే పొత్తులు కాల్చుటానికి మట్టి కుంపటి. తాజాగా అప్పుడే పొలము నుంచి తీసుకునివచ్చిన పొత్తులని చూసి కారుదిగాను కొన్ని కొనుక్కొన్నాను.

శుక్ల పక్షపు ప్రారంభము అవటమువల్ల చుక్కల రాజు అందించే వెన్నెల యింక ప్రపంచాన్ని పూర్తిగా తాకలేదు. రోడ్డు వారగా వున్న మర్కరీ లెంపు అప్పుడే జీవం పోసుకుంటోంది. ఎవరో పైకి పారేసిన పొత్తుల గింజలు ఎగిరి ఆకాశాన చుక్కలుగా అక్కడక్కడాపడివున్నాయి.